'ఫార్మా పీఎస్'పై నీలినీడలు

- ఏడాది క్రితం అద్దె భవనంలో గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- ఫార్మా రద్దుతో ఠాణా ఎత్తివేస్తారంటూ ఊహాగానాలు
- ఏడు నెలలుగా అద్దె నిలిపివేసిన టీఎస్ఐఐసీ
- అద్దె చెల్లించాలంటూ అధికారుల చుట్టూ యజమాని ప్రదక్షిణలు



నక్కర్తమేడిపల్లిలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్

యాచారం: నక్కర్తమేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ను ఉంచుతారా...తీసేస్తారా అనే అనుమానం వ్యక్తమవుతోంది. గత బీఆర్ఎస్ సర్కార్.. ప్రతిష్టాత్మకంగా 19వేల ఎకరాల్లో ఇక్కడ ఫార్మాసిటీ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ క్రమంలో ఫార్మాసిటీకి ప్రత్యేక రక్షణగా ఉండేలా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం పోలీస్ స్టేషన్ పరిధి, మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దాదాపు 15 గ్రామాలకు ప్రత్యేకంగా హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ను ఏర్పాటు చేశారు. నక్కర్తమేడిపల్లిలో ఓ భవనాన్ని అద్దెకు తీసుకొని ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ను తేదాది జూన్ 4న ప్రారంభించారు.పోలీస్ స్టేషన్కు శాశ్వత భవనం నిర్మించే వరకు ఫార్మాసిటీకి భూసేకరణ చేసే టీఎస్ఐఐసీనే అద్దె భవనానికి కొన్నినెలల పాటు అద్దె చెల్లించేలా అప్పటి సర్కార్ నిర్ణయించింది. మొదట్లో రెండు, మూడు నెలల కోమారు టీఎస్ఐఐసీ అద్దె చెల్లించేది.

ఏడు నెలలుగా అద్దె చెల్లించని వైనం..
అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు కావడంతో..హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్పై నీలిమేఘాలు కమ్ముకున్నాయి. ఆ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఫార్మాసిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఏడు నెలలుగా టీఎస్ఐఐసీ సైతం పీఎస్ భవనానికి అద్దె చెల్లించడం నిలిపివేసినట్లు సమాచారం. అద్దె చెల్లింపులో ఇటు పీఎస్ నుంచి గానీ అటు టీఎస్ఐఐసీ నుంచి గానీ స్పందన లేకపోవడంతో.. మరో పక్షంరోజులు వేచి చూసి స్టేషన్కు తాళం వేస్తానని యజమాని పీఎస్ సిబ్బందికి స్పష్టం చేశాడు.

మూతపడిన కుర్మిద్ద అవుట్ పోస్టు
సిబ్బంది కొరత కారణంగా కుర్మిద్ద గ్రామంలో ప్రారంభించిన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ అవుట్ పోస్టు మూత పడింది. ఇక్కడి నుంచి నక్కర్తమేడిపల్లిలో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్కు వెళ్లడం కష్టమవుతుందని అప్పట్లో జిల్లా మంత్రిగా ఉన్న సబితారెడ్డికి కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకుల మైలారం, మీరాఖాన్పేట, ముచ్చర్ల, సాయిరెడ్డిగూడ తదితర గ్రామాల ప్రజలు ఫిర్యాదు చేశారు. దగ్గరలో కుర్మిద్ద గ్రామంలో ప్రారంభించిన పోలీస్ స్టేషన్లోనే కందుకూర్ పోలీస్ స్టేషన్ (విలీనమైన) పరిధిలోని గ్రామాల ప్రజలు ఫిర్యాదులు చేసేలా ఒక ప్రత్యేక ఎస్ఐని నియమించారు.

ఫిర్యాదుల సంఖ్యలో తగ్గుదల..
ప్రస్తుతం నక్కర్తమేడిపల్లి గ్రామంలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్లో ఒక సీఐతో పాటు 22మంది సిబ్బంది ఉన్నారు. ఇద్దరు ఎస్ఐలు ఉండగా రెండు రోజుల క్రితం ఒకరు బదిలీ అయ్యారు. ఈ పోలీస్ స్టేషన్కు రెండు, మూడు రోజులకోమారు ఓ ఫిర్యాదు మాత్రమే వస్తుండటంతో ఆర్థిక భారంతో పోలీస్ ఉన్నతాధికారులు కూడా ఆలోచనలో పడినట్లు తెలిసింది. ఇదే విషయమై హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్కు అద్దె బకాయిపై సాక్షి ప్రతినిధి టీఎస్ఐఐసీకి చెందిన అధికారి వరణ్ను ఫోనులో సంప్రదించగా బకాయి చెల్లింపుపై ఉన్నతాధికారుల నుంచి స్పష్టత లేదని చెప్పారు.

అద్దె చెల్లించడం లేదు



మొదట్లో భవనానికి సంబంధించి అద్దె బాగానే చెల్లించేవారు. ఏడు నెలలుగా అద్దె చెల్లించడం లేదు. నిత్యం పోలీస్ స్టేషన్కు వెళ్లి పలుమార్లు సీఐ, ఎస్ఐను అద్దె అడుగుతున్నాను. ఎవరూ స్పందించడం లేదు. భవన నిర్మాణానికి చేసిన అప్పులకే ఇప్పటికీ వడ్డీ కడుతున్నాను. మరో 15రోజులు వేచి చూస్తాను. అద్దె మొత్తం చెల్లించకపోవతే తాళం వేస్తానని సీఐకి చెప్పాను.
– జగన్, భవన యజమాని, నక్కర్తమేడిపల్లి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



నక్కర్తమేడిపల్లిలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ అద్దె బకాయి విషయమై ఉన్నతాధికారులకు తెలియజేశాను. కొద్దినెలల పాటు అద్దె చెల్లించిన టీఎస్ఐఐసీ అధికారులు ప్రస్తుతం స్పందించడం లేదు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు కూడా బాగా తగ్గిపోయాయి. మరోసారి అద్దె విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను.
– నర్సింహారావు, సీఐ, హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్

ఉపాధ్యాయులకు బదిలీలు సహజం

ట్రాన్స్ఫర్లు, ప్రమోషన్లపై వెళ్తున్న టీచర్లకు సన్మానం

ఇబ్రహీంపట్నం: పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పరమేష్ ఆధ్వర్యంలో బదిలీలు, ప్రమోషన్లపై వెళ్తున్న ఉపాధ్యాయులను శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు గోవర్ధన్యాదవ్ హాజరై మాట్లాడుతూ.. జిల్లాకు అదనపు కేడర్ స్ట్రెంత్తో వచ్చిన ఉపాధ్యాయులను తిరిగి వెనుక్కి పంపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్రెడ్డి, ఉపాధ్యాయులు..రాజు, శ్రీనివాస్, శ్రీనివాస్రెడ్డి, వేణుగోపాల్రెడ్డి, జమీర్, మురారి పాల్గొన్నారు.

వెల్జాల్లో వీడ్కోలు సభ..
తలకొండపల్లి: విధి నిర్వాహణలో బదిలీలు సహజమని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ యాదవ్ హాజరై ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, శేఖర్, విష్ణువర్ధన్, శ్రీరామ్, ఉపాధ్యాయులు సుజాత, వెంకట్రెడ్డి, గీతాంజలి, పరమేష్, నస్రీన్, లీల తదితరులు పాల్గొన్నారు.

దేశ పౌరులను తయారుచేసే శక్తి..
యాచారం: మండల పరిధిలోని మొండిగౌరెల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న, ఇతర పాఠశాలల నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చిన ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదని అన్నారు. రేపటి దేశ పౌరులను తయారు చేసే శక్తి ఉపాధ్యాయులకే ఉందని అన్నారు. ఉపాధ్యాయులు జగదీష్, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


తలకొండపల్లి: ఉపాధ్యాయురాలిని సన్మానించిన నాయకులు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..
తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి రాగన్నగూడ, ఎస్ఎస్ఆర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పదకొండేళ్లుగా పనిచేసి.. బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడు సుందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రావణ్ కుమార్ను శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాగన్నగూడ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 320–సి జోనల్ చైర్మన్ ఎల్మటి వెంకట్ రెడ్డి, రాగన్నగూడ అధ్యక్షుడు సామ భీంరెడ్డి, కోశాధికారి శంకరయ్య, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ దివ్య, నాయకులు సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర రావు, అల్వాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం: బదిలీలు, ప్రమోషన్లపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించిన నాయకులు

క్లుప్తంగా

రూ.1.84 లక్షలు పలికిన తైబజార్

తలకొండపల్లి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ శ్రీకాంత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ సమక్షంలో తైబజార్ వేలంపాట నిర్వహించారు. గవర్నమెంట్ వేలంపాట రూ.1,72,447 ఉండగా.. గ్రామానికి చెందిన అశ్వ యాదయ్య వేలంపాటలో పాల్గొని రూ.1,84,000కు తైబజార్ను దక్కించుకున్నాడు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత, జ్యోతయ్య, మాజీ ఉప సర్పంచ్ అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేత


ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

తలకొండపల్లి: మండల పరిధిలోని పడకల్కు చెందిన రవి గత ఐదురోజులుగా బ్రెయిన్ స్ట్రోక్తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో అతడు సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసుకోగా.. అతడికి మంజూరైన రూ.5లక్షల ఎల్ఓసీని అతడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం హైదరాబాద్లోని తన నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్, మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం, నర్సింహా, రామస్వామి, చందు, శివ, కృష్ణ, శ్రీశైలం పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు


అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ లక్ష్మణ్

ఆమనగల్లు: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమనగల్లు కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో శుక్రవారం సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కలుషిత జలాలు తాగితే డెంగీ, మలేరియా, టైఫాయిడ్ తదితర విషజ్వరాలు, వ్యాపించే అవకాశం ఉందని.. కాచి వడపోసిన నీటినే తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు దామోదర్, వెంకటేష్, ఎల్లయ్య, సంతోష, గౌతమి, భాగ్యలక్ష్మి, సాయిరాం, కాలనీవాసులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ వసంత పర్యటించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆమె వెంట మున్సిపల్ కౌన్సిలర్ విజయ్కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేస్తున్న శివమోదీ

యాచారం: మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం బీజేవైఎం నేత బన్నె శివమోదీ నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, ఉచిత భోజనం అందుతుందని.. ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని శివమోదీ విద్యార్థులకు సూచించారు. భవిష్యత్లో కూడా విద్యార్థులకు తనవంతు సహకారం అందజేస్తానని తెలిపారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు

కమ్మగూడ కౌన్సిలర్ సునీల్

తుర్కయంజాల్: దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పురపాలక సంఘం కమ్మగూడ (18వ వార్డు) కౌన్సిలర్ కాకుమాను సునీల్ తెలిపారు. కమ్మగూడలోని క్రిస్టియన్ శ్మశానవాటికలో స్నానాల గదుల నిర్మాణానికి శుక్రవారం సునీల్ శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో చర్చి విచారణ గురువు జయరాజు, సహగురువు ఆరోగ్య స్వామి, చర్చి కమిటీ సభ్యులు ఆరోగ్యం, అడ్డగట్ల మరియ రాజు, అంకిత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీస్ పునరుద్ధరణ



బస్సు డ్రైవర్, కండక్టర్ను సన్మానించిన అనాజ్పూర్ గ్రామస్తులు

అబ్దుల్లాపూర్మెట్: మండల పరిధిలోని అనాజ్పూర్ గ్రామం మీదుగా ఇబ్రహీంపట్నం–హయత్నగర్ ఆర్టీసీ బస్సు సర్వీసును శుక్రవారం పునరుద్ధరించారు. గతంలో ఈ మార్గంలో నడిపే బస్సు సర్వీసును అధికారులు రద్దు చేయడంతో గ్రామస్తులు పీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో బస్సు సర్వీసును కొనసాగించాలని ఆర్టీసీ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం నుంచి బస్సు సర్వీస్ ప్రారంభం కావడంతో అనాజ్పూర్ గ్రామంలో ఆర్టీసీ బస్సుకు గ్రామస్తులు పూజలు చేసి డ్రైవర్, కండక్టర్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బాల్రెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్గౌడ్, శ్రీశైలం యాదవ్, శివయ్య, రాంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

సబ్ స్టేషన్ల ఎదుట వినియోగదారుల నిరసన


తలకొండపల్లి: నిరసన తెలుపుతున్న రాంపూర్ గ్రామస్తులు

తలకొండపల్లి: విద్యుత్ సమస్యను పరిష్కరించాలని మండల పరిధిలోని రాంపూర్ గ్రామస్తులు కోరారు. గ్రామానికి చంద్రధన విద్యుత్ సబ్స్టేషన్ నుంచి కరెంట్ సరఫరా అవుతోందని.. అయితే రెండు నెలలుగా సరాఫరా సరిగాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో విద్యుత్ అధికారుల తీరును నిరసిస్తూ చంద్రధన బస్టాండ్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. వర్షం వస్తే గ్రామంలో కరెంట్ పోతుందని రెండు నెలలుగా ఇదే పరిస్థితి ఉందని రైతులు వాపోయారు. సబ్ స్టేషన్కు వెళ్లి సిబ్బందిని అడుగుదామంటే వారు అందుబాటులో ఉండరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హరిమోహన్ రెడ్డి, అశోక్రెడ్డి, రంగారెడ్డి, ఆంజనేయులు, నర్సింహారెడ్డి, సుదర్శన్రెడ్డి, రమేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు..
కడ్తాల్: మండల పరిధిలోని సాలార్పూర్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని శుక్రవారం గ్రామస్తులు చల్లంపల్లి సబ్ స్టేషన్కు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో శుక్రవారం ఉదయం నుంచి రాత్రివరకు విద్యుత్ సరఫరా లేదని.. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఫిర్యాదు చేస్తే విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డెంగీ నివారణపై అవగాహన

తలకొండపల్లి: డెంగీ వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అధికారులు, సిబ్బందికి అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామాల్లో ఫాగింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారెడ్డి, డాక్టర్లు స్నేహ, సైదమ్మ, ఏపీఓ కృష్ణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రద్దీ

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఈకేవైసీ సాంకేతిక లోపంతో సర్వర్ పనిచేయకపోవడంతో గురువారం ఒక్క రిజిస్ట్రేషన్ కూడా జరుగని విషయం తెలిసిందే. మరుసటి రోజు సాంకేతిక లోపాన్ని సరిచేయడంతో రిజిస్ట్రేషన్ల చేయించుకునేందుకు ఒక్కసారిగా పెద్దసంఖ్యలో జనాలు రావడంతో రద్దీగా మారింది. నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడ డాక్యుమెంట్ రైటర్లు, సబ్రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది బిజీగా కనిపించారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని చరికొండ గ్రామానికి చెందిన జంగయ్య, చిందం గుండాలు, కిష్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాలను శుక్రవారం కాంగ్రెస్ నేతలు పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, మాజీ ఎంపీటీసీ రాములుగౌడ్, నాయకులు.. జహంగీర్ అలీ, మహేశ్, రాములు, కృష్ణయ్య, హరిచందర్ తదితరులు ఉన్నారు.

అంతయ్య కుటుంబానికి..
తలకొండపల్లి: మండల పరిధిలోని ఇప్రాయిపల్లికి చెందిన రాచాలపల్లి అంతయ్య (63) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. శుక్రవారం మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.9000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ.ముజీబుర్ రహ్మాన్, అజీజ్ పాల్గొన్నారు.

లెప్రసీ బాధితులకు మెడికల్ కిట్ల పంపిణీ


కిట్లు పంపిణీ చేస్తున్న ఎన్టీపీసీ ప్రతినిధులు

అబ్దుల్లాపూర్మెట్: పెద్దఅంబర్పేట పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో గల శాంతినగర్ కాలనీ, సంతోష్నగర్ కాలనీల్లో నివసించే లెప్రసీ బాధితులకు ఎన్టీపీసీ ప్రతినిధుల సహకారంతో మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. లెప్రా సొసైటీ ద్వారా స్లాప్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి చేతుల మీదుగా 105 మంది బాధితులకు మెడికల్ కిట్లను అందజేశారు. కాలనీ అధ్యక్షుడు సామెల్ తదితరులు పాల్గొన్నారు.

రమేష్నాయక్కు డాక్టరేట్



ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మేడిగడ్డతండాకి చెందిన ఎస్.రమేష్ నాయక్ ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఓయూలో పీజీ పూర్తిచేసిన రమేష్ నాయక్ ప్రొఫెసర్ చెన్నప్ప మార్గదర్శకంలో 'పాలసీ హోల్డర్స్ సాటిస్ఫాక్షన్ టువార్డ్స్ సర్వీసెస్ ఆఫర్ బై ఎల్ఐసీ ఏ స్టడీ విత్ రెఫరెన్స్ టూ హైదరాబాద్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఇటీవల పరిశోధన పూర్తిచేసిన రమేష్ నాయక్కు ఓయూ అధికారులు డాక్టరేట్ పట్టా అందించారు. రమేష్ నాయక్కు డాక్టరేట్ రావడం పట్ల తండావాసులు హర్షం వ్యక్తంచేశారు.

'అక్షయపాత్ర'ను ఉపసంహరించుకోవాలి


తలకొండపల్లి: ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

తలకొండపల్లి: పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు శుక్రవారం ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. జిల్లాలోని ఏడు మండలాల్లో మధ్యాహ్న బోజన పథకం నిర్వహణను అక్షయ పాత్రకు ఇచ్చారని.. ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు. అక్షయ పాత్రకు అప్పజెప్పవద్దు–మా పొట్ట కొట్టవద్దని నినదించారు. కార్యక్రమంలో భోజన కార్మికుల మండల అధ్యక్షురాలు రమాదేవి, కార్యదర్శి హేమలత, మంజుల, బాలమణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు రోడ్డున పడతారు..
కడ్తాల్: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకిచ్చే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీఐటీయూ ఏరియా కార్యదర్శి పెంటయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఏంఈఓ సర్దార్ సింగ్, నోడల్ అధికారి జంగయ్యకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్మికులను యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు సత్యమ్మ, సభ్యులు యాదమ్మ, భాగ్యమ్మ, వరలక్ష్మి, బుజ్జమ్మ తదితరులు ఉన్నారు.

మురుగు సమస్య పరిష్కరిస్తాం

ఎంపీడీఓ బాలశంకర్

మంచాల: రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా మారిన సమస్యను సత్వరమే పరిష్కారం చేయిస్తామని మంచాల ఎంపీడీఓ బాలశంకర్ అన్నారు. మంచాల మండల పరిధిలోని చిత్తాపూర్–తిప్పాయి గూడ గ్రామాల మధ్య రోడ్డుపై పారుతున్న మురుగు సమస్యను శుక్రవారం ఆయన పరిశీలించారు. రోడ్డుపై మురుగు పారడం వల్లన ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. పారిశుధ్య సిబ్బందికి ఆదేశాలు జారిచేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మదుసూధన్ చారి, సీపీఎం మండల నాయకుడు యాదయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు పక్కన నిలిచిన మురుగును పరిశీలిస్తున్న ఎంపీడీఓ బాలశంకర్

పూర్వప్రాథమిక విద్యపై శిక్షణ

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలకు పూర్వ ప్రాథమిక విద్య, సంరక్షణపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ పరిధిలోని 220 మంది అంగన్వాడీ కార్యకర్తలను ఆరు బ్యాచ్లుగా విభజించి ఒక్కో బ్యాచ్కు 3 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ రోజ, మాస్టర్ ట్రైనర్ పార్వతి, సూపర్ వైజర్లు శబరి, సరళ, కవిత, మమత, బాలమణి, పద్మ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ పూర్తిచేసుకున్న అంగన్వాడీ కార్యకర్తలు